క్లుప్తంగా

వైఎస్సార్ జలకళ బోర్లు పరిశీలన



ఇందుకూరుపేటలో బోరు తనిఖీ చేస్తున్న సామాజిక తనిఖీ సిబ్బంది

దేవీపట్నం: వైఎస్సార్ జలకళ పథకంలో భాగంగా గతేడాది ఏర్పాటు చేసిన బోరుబావులకు సామాజిక తనిఖీ నిర్వహించారు. ఇందుకూరుపేట, శరభవరం గ్రామాల్లో నిర్మించిన బోర్ల లోతు, వ్యాసార్థం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారు రైతుల సమక్షంలో క్షేత్రస్థాయి తనిఖీ చేశారు. కార్యక్రమంలో రంపచోడవరం క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ వి. వీరన్న, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, సామాజిక తనిఖీ విభాగం డీఆర్పీ ఎ. అప్పలనాయుడు, బి. సతీష్ పాల్గొన్నారు.

నేడు శరభవరంలో 'గడప గడపకు'

దేవీపట్నం: శరభవరం గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కుంజం మురళీ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరు కావాలని కోరారు.

సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి

హుకుంపేట: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం తెలిపారు. కొట్నాపల్లి సచివాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. అక్కడ రికార్డులను పరిశీలించారు. సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామల్లో డ్రాపౌట్ విద్యార్థులు ఉంటే వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలల్లో చేర్పించాలని వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు శివాజీ, కన్వీనర్లు పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ



రింతాడలో దోమల నివారణ మందు పిచికారీ పనులు

గూడెంకొత్తవీధి: మలేరియాను నివారించేందుకు దోమల నివారణ మందును పిచికారీ చేయించుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి వినయ్‌కుమార్ తెలిపారు. సీలేరు మలేరియా సబ్ యూనిట్ అధికారి కన్నబాబు ఆధ్వర్యంలో సోమవారం రింతాడ సచివాలయం పరిధి గ్రామాల్లో పిచికారీ పనులు జరిగాయి. హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, సచివాలయ ఏఎన్ఎం కుమారి, ఎంఎల్‌హెచ్‌పీ నిర్మల పాల్గొన్నారు.

17 అంశాలపై ఎస్.డి.జి సర్వే



సచివాలయ సిబ్బందితో సమీక్షిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర

అడ్డతీగల: గ్రామ సచివాలయాల పరిధిలో ఎస్.డి.జి సర్వే (సస్టైన్‌బుల్ డెవలప్‌మెంట్ గోల్స్)ని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్వహించాలని ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయాల ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ఆదేశాల ప్రకారం 192 దేశాల్లో ఎస్.డి.జి సర్వే జరుగుతుందన్నారు. వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. సర్వేలో పేర్కొన్న విధంగా 17 అంశాలపై క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలను అందించాలని సూచించారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
✆ 9966329167, 9912440601
సాక్షి



చింతపల్లి: సర్పంచ్‌లకు పత్రం అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



అనంతగిరి: మాట్లాడుతున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, అధికారులు



జి.మాడుగుల: బొయితిలి సర్పంచ్ మాలన్న, ఎంపీటీసీ అప్పలరాజులను సన్మానిస్తున్న ఎంపీపీ పద్మ, ఎంపీడీవో చంద్రశేఖరరావు



గంగవరం: ఉత్తమ సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఉత్తమ పంచాయతీలకు పురస్కారాలు

చింతపల్లి: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలువురు సర్పంచ్‌లను ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీడీవో లాలం సీతయ్య సన్మానించారు. పంచాయతీల వ్యవస్థను బలోపేతం చేయడానికి ఏటా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. ఉత్తమ సేవలు అందించిన సర్పంచులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. 17 పంచాయతీలకుగాను 14 మంది సర్పంచులకు వీటిని ప్రదానం చేశారు. ఈవోపీఆర్డీ శ్రీనివాస్, సర్పంచులు సంఘం అధ్యక్షురాలు దురియా పుష్పలత, మండల అధ్యక్షుడు మోరి రవి, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: పంచాయతీల ప్రగతితోనే రాష్ట్రాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని ఎంపీపీ శెట్టి నీలవేణి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ గంగరాజు, కో ఆప్షన్ సభ్యుడు మదీనా, ఎంపీడీవో కుమార్, ఈవోపీఆర్డీ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని 11 గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి సోమవారం అవార్డులను ఎంపీపీ కొర్రా పద్మ, ఎంపీడీవో సీహెచ్ చంద్రశేఖరరావు అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉత్తమ పంచాయతీగా ఎంపికైన బొయితిలి సర్పంచ్ మాలన్న, ఎంపీటీసీ లంబూరు అప్పలరాజులకు శాలువా కప్పి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మిగతా గ్రామ పంచాయతీల సర్పంచ్, ఎంపీటీసీలను సన్మానించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: గ్రామాభివృద్ధిలో సర్పంచులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబిరత్నం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ, కొత్తాడ సర్పంచ్ శారపు కామరాజుదొర, జియ్యంపాలెం సర్పంచ్ కంగల సుబ్బలక్ష్మి, పిడతమామిడి సర్పంచ్ నేషం మరిడమ్మలను ఎంపీపీ, జెడ్పీటీసీలతోపాటు మండల పరిషత్ పరిపాలనాధికారి జి. సిద్దేశ్వరరావు, ఈవోపీఆర్డీ కె.నరసింగరావు, నెల్లిపూడి ఎంపీటీసీ కనకలక్ష్మి, దుశ్శాలువాలు, పూలదండలతో సత్కరించి ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.

అడ్డతీగల: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైన బొడ్లంక సర్పంచ్ బోనెం రాఘవ, గ్రామ కార్యదర్శి బాలకృష్ణలను ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.బాపన్నదొర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈవోపీఆర్డీ చిన్నబాబు, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: పంచాయతీలు గ్రామ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ పంచాయతీలకు ప్రశంసాపత్రాలను అందించారు. పచ్చదనం నీటి లభ్యత, పరిశుభ్రత వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని వీటిని ఎంపిక చేసినట్టు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పాపారావు, పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని నాలుగు పంచాయతీలు ఉత్తమైనవిగా ఎంపిక చేసి సోమవారం ఆయా సర్పంచ్‌లు, కార్యదర్శులకు ఘన సన్మానం చేశారు. చెరకుంపాలెం, లాగరాయి, తంటికొండ, మారేడుబాక సర్పంచ్‌లు, కార్యదర్శులను ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, ఎంపీటీసీ గంగదుర్గ, వైఎస్సార్‌సీపీ నాయకుడు బొడ్డు వెంకటరమణ, ఎంపీడీవో బాపన్నదొర దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. సన్మాన గ్రహీతల్లో సర్పంచ్‌లు దాసరి నాగేశ్వరరావు, మిరియాల గణలక్ష్మి, ఆగూరి శుభలక్ష్మి, తొంటా ఆదిరాజు ఉన్నారు.

వై.రామవరం: పంచాయతీ కార్యదర్శి మధుసూదనరాజు అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి హాజరై ఏడుగురు ఉత్తమ సర్పంచ్‌లకు ఘన సన్మానం చేశారు. యార్లగడ్డ సర్పంచ్ పల్లాల పద్మావతి, పనసలపాలెం సర్పంచ్ రోలిపల్లి నరసింహమూర్తి, పి.యర్రగొండ సర్పంచ్ పల్లాల రాజేశ్వరి, చవిటిదిబ్బలు సర్పంచ్ బచ్చలి చిన్నమ్ములు, దేవరమడుగులు సర్పంచ్ ముత్యాల నూకరాజు, కె.యర్రగొండ సర్పంచ్ వెదుళ్ల సత్యనారాయణరెడ్డి, బొడ్డగండి సర్పంచ్ వేమ సంధ్యారాణిలను దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయా సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, గ్రామ వలంటీర్లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెదబయలు: సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనలో ప్రతిభ కనబరిచి ఎంపికైన ఉత్తమ గ్రామ పంచాయతీలకు ఎంపీడీవో పూర్ణయ్య, జెడ్పీటీసీ కూడా బొంజుబాబు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. మండలంలో జామిగుడ, ఇంజరి, పెదకోడాపల్లి, కిముడుపల్లి, లక్ష్మీపేట, పర్రెడ, సీతగుంట పంచాయతీలు ఎంపికయ్యాయి. వైస్ ఎంపీపీలు పాంగి సోనే, కొర్రా రాజుబాబు, మండల ఇంజినీరింగ్ అధికారి సంజీవరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



వై.రామవరం: సర్పంచ్‌లకు సన్మానం చేసిన ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది



అడ్డతీగల: బొడ్లంక సర్పంచ్ రాఘవని సన్మానిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర



గూడెంకొత్తవీధి: ప్రశంసాపత్రాలను అందిస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంపీపీ బోయినకుమారి



రాజవొమ్మంగి: ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌లతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు



పెదబయలులో కిముడుపల్లి సర్పంచ్‌కు సర్టిఫికెట్ అందిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీడీవో తదితరులు

జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



కరపత్రం అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, చెట్టి వినయ్, ఇతర నాయకులు

సాక్షి,పాడేరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ విప్లవం నెలకొందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. పాడేరు-1 గ్రామ సచివాలయం పరిధిలోని గడ్డికాలనీ, బక్కులపనుకు గ్రామాల్లో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు ఎమ్మెల్యే తిరిగారు. ప్రభుత్వం అమలు జేసిన పథకాలను లబ్ధిదారులకు వివరించడంతో పాటు ప్రభుత్వ పాలనపై పీపుల్స్ సర్వే నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలతో ఆమె మమేకమయ్యారు. వారి వ్యక్తిగత, గ్రామాల సమస్యలను తెలుసుకున్నారు. లబ్ధిదారుల గృహాలకు సీఎం ఫొటోలతో కూడిన స్టిక్కర్లను అంటించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ కూడా తమ వీధిలో జరిగిన ఈ కార్యక్రమంలో హుషారుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను నేరవేరుస్తూ దేశంలోనే ఆదర్శ సీఎంగా నిలిచారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సీదరి మంగ్లన్నదొర, జిల్లా వ్యవసాయ మండలి అధ్యక్షురాలు సరస్వతి, పాడేరు ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, డైరెక్టర్ రామసత్యవతి, ఎంపీటీసీలు చల్లా చిట్టమ్మ, రామకృష్ణపాత్రుడు, పీఎసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, కేసీఎస్ ఇన్‌చార్జి కోటేశ్వరరావు, లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, సచివాలయం కన్వీనర్లు కొట్టగుళ్లి నాగేంద్ర, రాజారావు, మాజీ ఎంపీపీ సీదరి మంగ్లన్నదొర, పార్టీ నాయకులు బొంజుబాబు, రామారావు, కిముడు కొండమ్మ, కొట్టగుళ్లి చిన్ని, అల్లాడ నగేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలన ఘనత సీఎం జగన్‌దే

- రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

గంగవరం: ప్రజా సంక్షేమ పాలన అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పంద్రప్రోలు పంచాయతీలో నీలవరం, పోతందొరపాలెం, పంద్రప్రోలు గ్రామాల్లో ఆమె ఇంటింటికీ తిరిగారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్యం అందించడం కోసం రంపచోడవరంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. నీలవరం గ్రామస్తుల వినతి మేరకు గ్రామంలో అన్ని వీధులకు కుళాయిల ద్వారా నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో తన దృష్టి వచ్చిన సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబిరత్నం, వైస్ ఎంపీపీ కె.రామతులసీ, మోహనాపురం, నెల్లిపూడి ఎంపీటీసీలు వెంకటలక్ష్మి, కనకలక్ష్మి, సర్పంచ్‌లు కుంజం తమ్మన్నదొర, కురసం అక్కమ్మ, కామరాజు, రామలక్ష్మి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అప్పలరాజు, మండల ఇన్‌చార్జి రఘునాథ్, వైఎస్సార్ సీపీ విద్యా విభాగం అధ్యక్షుడు పిర్ల శ్రీను, మండల పరిషత్ పరిపాలనాధికారి సిద్దేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఫయాజ్ బాషా, ఏపీఎం జేమ్స్, ఎస్సై చినబాబు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నీలవరంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

సంక్షేమ పథంలో గిరి గ్రామాలు



వై.రామవరం: వాల్మీకి నగర్‌లో అవగాహన



ముంచంగిపుట్టు: వనుగుమ్మలో సంక్షేమం వివరిస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యలక్ష్మి

ముంచంగిపుట్టు: జగనన్న పాలనలో సంక్షేమ పథంలో గిరిజన గ్రామాలు పయనిస్తున్నాయని వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి తెలిపారు. మండలంలోని వనుగుమ్మ పంచాయతీ పనస, వలైబీరు, మొక్కపుట్టు, దొరగూడ, దాబుగూడ గ్రామాల్లో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్ మిల్కిలు ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించి, సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి పనులపై వివరించారు.

మారేడుమిల్లి: గిరిజన గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని సర్పంచ్ దూడ ప్రేమ్‌లత అన్నారు. సోమవారం చట్లవాడ పంచాయతీ పరిధి బోదులూరులో ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆమె ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు గురించి వివరించి, కరపత్రాలు పంపిణీ చేసారు. స్టిక్కర్లు అతికించారు. సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, ప్రతాప్ రెడ్డి, దూడ రాజేష్, పోడియం లక్ష్మి రాధిక, దూడ సుందర్ పాల్ పాల్గొన్నారు.

వై.రామవరం: స్థానిక గ్రామ సచివాలయం పరిధి వాల్మీకినగర్‌లో కన్వీనర్ మంచినీళ్ల నారాయణరావు సారథ్యంలో గృహసారథులు సోమవారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్తు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. 45 ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లాల బాలురెడ్డి, గ్రామ వలంటీర్లు గొర్లె నాగమణి, ముర్ల రాంబాబు, గృహసారథులు కుక్కల సత్యనారాయణ, జంప సోమాలమ్మ, కళ్యాణి పాల్గొన్నారు.

జి.మాడుగుల: పెద్దలువ్వాసింగి పంచాయతీ చుట్టుగుమ్మి, రాసకొండ, తడపాలెం గ్రామాల్లో సచివాలయ కన్వీనర్ గబ్బాడి పండుదొర ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరుపై లబ్ధిదారుల అభిప్రాయ సేకరణ చేశారు. ఇంటి యజమానుల అనుమతితో స్టిక్కర్లను అంటించారు. గడుతూరు, గెమ్మెలి, వంజరి, సింగర్బ తదితర పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

సోషల్ ఆడిట్‌పై శిక్షణ



శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయులు

వై.రామవరం: ఎంఈవో కె.తాతబ్బాయిదొర అధ్యక్షతన యార్లగడ్డ రైతు భరోసా కేంద్రంలో సోమవారం మండల స్థాయి పేరెంట్స్ కమిటీ సోషల్ ఆడిట్‌పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆన్‌లైన్ యాప్ ద్వారా నిర్వహించే సోషల్ ఆడిట్ కార్యక్రమంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లోకి వెళ్లి పేరెంట్స్ కమిటీ సభ్యులకు అవగాహన కల్పిస్తారని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ దూడ టాల్‌స్థాయి బాబు, పాడేరు మహేష్, సీఆర్పీలు గొర్లె ఆనంద్, వాసు, రాఘవరెడ్డి, రాజ్‌కుమార్, బుల్లిదొర పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే గిరిజన గ్రామాలభివృద్ధి

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతోనే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని గుంటగన్నెల పంచాయతీ పింపోల్‌గుడ, జాకరవలస, గుంటగన్నెల గ్రామాల్లో సోమవారం గపడ గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన 231 గడపలు తిరిగి సంక్షేమ పథకాల అమలుతీరు, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఎవరూ కావాలని అడగ్గా, ఎక్కువ శాతం మహిళలు జగన్ ప్రభుత్వమే కావాలని చెప్పారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్నా నేరుగా తమ వద్దకు రావాలని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జాకరవలసలో డ్రైనేజీ, సీసీరోడ్లు కావాలని గిరిజనులు వినతి పత్రం అందజేశారు. వీటిని నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడ ఉద్యోగులతో సమీక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శెట్టి గంగాధర్‌స్వామి, ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజరమేష్, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, శారద, ఎంపీటీసీ పద్మ, ఉప సర్పంచ్‌లు త్రినాథ్‌రావు, జగ్గునాయుడు, వైస్ ఎంపీపీ లలిత, పార్టీ మండలాధ్యక్షుడు గోపాల్, పార్టీ మహిళ అధ్యక్షురాలు శాంతి, లీలారాణి, సచివాలయ కన్వీనర్ గణపతి, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మొద్దు, సీనియర్ నాయకులు బాక సింహాచలం, తుమ్‌నాథ్, కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ మహదేవ్, ఎంపీడీవో నగేష్, సీడీపీవో నీలమ, కన్వీనర్లు దాస్సుబాబు, తదితరులు పాల్గొన్నారు.



గుంటగన్నెలలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

ముంచంగిపుట్టు: గ్రామాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని కిలగాడ వైద్యాధికారి పి.శిరీష తెలిపారు. ఏనుగురాయి పంచాయతీ జంగంసరియా, మజ్జిగూడ గ్రామాల్లో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి రోగులకు వైద్య సేవలు అందించారు.అనంతరం గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి, రోగులను పరీక్షించారు. గ్రామాల్లో దోమలు నిల్వ ప్రదేశాలను గుర్తించి, గిరిజనులకు యాంటీ లార్వాపై అవగాహన కల్పించారు. ఎంపీహెచ్ఈవో కె.సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది ముక్తమ్మ, అనిత, మహేష్, వేణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

చింతపల్లి రూరల్: బెన్నవరం పంచాయతీ పోతురాజుగున్నలకు చెందిన వంతల చెంబునాయుడు ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య సోమవారం పరామర్శించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రభుత్వపరంగా రావాల్సిన పరిహారాన్ని మంజూరు చేయించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈదురు గాలులు కారణంగా లోతుగడ్డ పంచాయతీ లింగాలగుడికి చెందిన కిముడు జానకమ్మ ఇంటి పైకప్పు ఎగిరిపోవడంతో ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో లోతుగడ్డ సర్పంచ్ చింతర్ల సునిల్, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి నగదు, సరుకులు అందిస్తున్న జెడ్పీటీసీ

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్:
✆ 9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com